# తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు...!

సామ్రాట్




"ఏయ్ కావ్యా!" డాబా పై నుంచి అరిచింది నీలిమ.

తన ఇంటి ముందున్న వాకిలిని చిమ్ముతున్న కావ్య తలెత్తి చూసింది. డాబాపై నీలిమ చేయి ఊపుతూ కనిపించింది.

"హాయ్...!" పలకరింపుగా నవ్వింది కావ్య.

"అరగంటలో మా ఇంటికి రాగలవా?" అడిగింది నీలిమ.

"అమ్మో! బోల్డు పనుందే! అమ్మ తిడుతుంది!" కొంచెం భయంగా అంది కావ్య.

"అబ్బా...! ఎప్పుడు చూసినా పని వుంది...పని వుంది...అంటావ్! నీతో ఇదే గోల...!" విసుక్కుంది నీలిమ.

"సరేలేవే! ఓ గంట తర్వాత వస్తాను! ఇంక నన్ను పని చేసుకోనియ్" అంది కావ్య నవ్వుతూ.

"అదీ...! అలా రా దారికి...! సరిగ్గా గంట తర్వాత నా ముందు వాలిపోవాలి!" కుడి చేతి చూపుడు వేలిని ఊపుతూ అంది నీలిమ.

✻ ✻ ✻

కావ్య, నీలిమలు ఇద్దరూ టెన్త్ క్లాసు నుంచి ఫ్రెండ్స్. ఇపుడు ఇద్దరూ డిగ్రీ ఫైనలియర్‌లో వున్నారు. ఇద్దరివి ఎదురెదురు ఇళ్ళే. నీలిమ వాళ్ళది డాబా అయితే కావ్య వాళ్ళది పెంకుటిల్లు. నీలిమ వాళ్ళ నాన్న కాంట్రాక్టరు. ఆయనకి తోడుగా పనివాళ్ళు, మందీ మార్బలం ఉంటారు. కావ్య వాళ్ళ నాన్న ఎలిమెంటరీ స్కూల్లో ఇంగ్లీషు మాస్టారు. ఆయనకి తోడుగా కొడుకు నిరుద్యోగం. ఇంటి అప్పులు తోడుగా వున్నాయి. కావ్య చదువు పూర్తవగానే ఆమెకి పెళ్ళి కూడా చేయాలి. కావ్య, నీలిమల మధ్య గడచిన ఐదు సంవత్సరాలలో స్నేహం బాగా పెరిగింది.

✻ ✻ ✻

ఇంట్లో పని ముగించుకుని కావ్య నీలిమ వాళ్ళింటికి బయల్దేరుతూ "అమ్మా! నీలూ వాళ్ళింటికి వెళ్ళొస్తానే...!" అంది.

"వెళ్ళి గంటల తరబడి హస్కు వేసుకుని కూర్చోకు. భోజనాల వేళకల్లా ఇంటికొచ్చెయ్...!" అంది కావ్య తల్లి అన్నపూర్ణ.

"అలాగే...!" అంటూ వెళ్ళింది కావ్య.

నీలిమ వాళ్ళింట్లోకి అడుగుపెట్టింది కావ్య. ఇంటి ముందున్న తోటలో వాలు కుర్చీ వేసుకుని రిలాక్స్‌డ్‌గా కూర్చుని వున్నాడు నీలిమ తండ్రి యాదగిరి. ఇద్దరు పని వాళ్ళు ఆయన కాళ్ళు పడుతున్నారు. ఆయనకి ఇరుపక్కలా వెనకాలే నించుని వున్నారు ఆయన మనుషులు ఐదారుగురు. అదెప్పుడూ కనిపించే దృశ్యమే!

తలొంచుకుని ముందుకు నడిచిన కావ్య కొంచెం తలెత్తి "నమస్తే అంకుల్!" అంది వినమ్రంగా చేతులు జోడించి.

"ఆఁ నమస్తేరా! ఏం బేటా? బావున్నావా? నాన్నగారు ఉన్నారా?" పలకరింపుగా అడిగాడు యాదగిరి.

"బావున్నాను అంకుల్! నాన్నగారు స్కూలుకి వెళ్ళారు" అంది కావ్య.

"మా నీలూకోసమేనా వచ్చింది? ఇంట్లో వుంది వెళ్ళరా!" అన్నాడు యాదగిరి.

"అలాగే అంకుల్!" అంటూ లోనికెళ్ళింది కావ్య.

యాదగిరి వెనకాల నించున్న మనుషుల



## రింకీఖన్నా నిశ్చితార్థం

డింపుల్ కపాడియా రెండవ కూతురు రింకీ ఖన్నాను కూడా అత్తవారింటికి పంపే ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ప్రయత్నంలో భాగంగానే రింకీకి లండన్‌కు చెందిన సమీర్ సరన్ అనే వ్యక్తితో నిశ్చితార్థం జరిగింది. ఎలాగూ సినిమా కెరీర్‌లో తన స్థానాన్ని ఏర్పరుచుకోవడంలో విఫలమైన రింకీ పెళ్ళి చేసుకోవాలని తీసుకున్న నిర్ణయం మంచిదే. విదేశీ సౌందర్య పత్రికకు భారత దేశంలో సంపాదకురాలిగా పదవీ బాధ్యతలను రింకీ చేపట్టనుంది. (బెస్ట్ ఆఫ్ లక్ రింకీ.)

మొహాల్లో ఎపుడూ ఏ భావమూ కనిపించదు. మరమనుషుల్లా ఉంటారు. ఎలిమెంటరీ స్కూల్లో చదివిన రకాలు. ఏ పనీపాటా లేకుండా తిరుగుతుంటే యాదగిరి వాళ్ళని మందలించి వాళ్ళ తల్లిదండ్రుల్ని పిలిపించి తన దగ్గర వుంచుకున్నాడు.

"అదే భాగ్యం... తమబోటి వాళ్ళ దగ్గరుంటే ఆ పాడు తిరుగుళ్ళు మానేస్తారు" అని భావించి వాళ్ళ తల్లిదండ్రులు వాళ్ళని యాదగిరి దగ్గరే ఉండమన్నారు.

యాదగిరి సారా కాంట్రాక్టరు. తన పనిలో తనకు సాయంగా ఉంటారని వాళ్ళని తన దగ్గరే పనిలో ఉంచుకున్నాడు. ఆయన చెప్పిన పన్లు చేయడం, ఇంటి పన్లు చూడడం వాళ్ళ డ్యూటీ. యాదగిరికి ఒకే ఒక్క కూతురు. గారాబంగా పెరిగింది.

తరచూ కావ్య వాళ్ళింటికి రావడం, నీలిమ కూడా కావ్య ఇంటికి వెళ్ళడం జరుగుతూ వుంటుంది.

కావ్య నీలిమ రూంలోకి వెళ్ళగానే హుషారుగా ఈల వేసిన నీలిమ్మ తన రూం గడియ పెట్టేసి "హుర్రే! నీకీ విషయం తెల్సా? వినోద్ మనల్ని ఈ రోజు సాయంత్రం సిన్మాకి వెళ్దాం రమ్మన్నాడు" ఎగ్జయిటింగ్‌గా అంది.

అది విని "ఇంతేనేంటి? ఈమాత్రం దానికే అర్జంటుగా రమ్మంటూ కేకేశావ్!" అంది కావ్య.

"ఏంటి నీకీ విషయం అంత సింపుల్‌గా అనిపిస్తోందా? వినోద్ ఎన్నాళ్ళ తర్వాత సిన్మాకెళ్దామన్నాడో తెల్సా?" చిన్నబుచ్చుకుంది నీలిమ.

"ఒసేయ్ మొద్దూ! సిన్మాకి మనిద్దరం ఎన్నిసార్లు కల్సి వెళ్ళలేదూ? అతను రమ్మనగానే చంకలు గుద్దుకుంటూ వెళ్ళిపోవడమే! అతన్తో సిన్మాలకి షికార్లకి వెళ్ళడం అంత మంచిది కాదు. ఇంట్లో తెలిస్తే కొంప మునుగుతుంది!" మందలించింది కావ్య.

"మనం వెళ్ళకపోతే పాపం వినోద్ ఎదురు చూస్తాడే...!" నీలిమ గొంతు జీరబోయింది.

"ఏంటి? మనం అని నన్నూ జోడేస్తున్నావ్. అతన్తో సిన్మాకి నీకు వెళ్ళాలనుంటే నన్నెందుకే పిలుస్తావ్! అయినా ఇపుడు సిన్మాకెళ్ళకపోతే కొంపలేం అంటుకుపోవుగానీ! ఇంకేంటి విషయాలు? ఆంటీ ఏం చేస్తోంది?" అంటూ గదిలోంచి బయటికి వెళ్ళబోయింది కావ్య.

"నిన్ను పిలిచింది నాతో మాట్లాడ్డానికే గానీ మా అమ్మతో కాదు. ఇట్రా!" అంటూ నీలిమ కావ్యని చేయి పట్టి లాగింది రూంలోకి.

అప్పటికే నీలిమ కళ్ళల్లో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి. ఆమె అసలే ఎమోషనల్ వ్యక్తి. ఊరికే ఎగ్జయిట్ అయిపోతుంటుంది. ఆ విషయం కావ్యకి బాగా తెలుసు.

"అది కాదే నీలూ! మొన్నటికి మొన్న క్లాసు ఎగ్గొట్టి సాయంత్రం దాకా షికార్లు కొట్టొచ్చావ్ వినోద్‌తో. అసలే పరీక్షలు దగ్గరికొచ్చాయి. నువ్వీ తిరుగుళ్ళు మానేస్తే మంచిదే! అయినా అతన్తో ఏంటా చనువు? అసలేంటి నీ ఉద్దేశం?" అనునయంగా అడిగింది కావ్య.

"వినోద్‌ని చూడకుండా నేనుండలేనే కావ్య! నేను డిగ్రీ పరీక్షలు రాసినా రాయకపోయినా నాకు దిగుల్లేదు. నా మనసు అతను దోచేశాడు. అతన్తో ఎంత సేపు గడిచినా తనివి తీరదు" ఉద్వేగంతో చెప్పింది నీలిమ.

కొద్దిసేపటి దాకా కావ్యకి నోట మాట రాలేదు. నీలిమ ప్రవర్తనని చూసి ఆమె పరిణితి చెందని మనస్తత్వాన్ని చూసి జాలేసింది కావ్యకి.

"ఆఫ్టరాల్ సిన్మాలకోసం షికార్లకోసం విలువైన కాలాన్ని, చదువుని పణంగా పెడతావుటే రాస్కెల్!" కోపంగా అంది కావ్య.

"కావ్యా! నన్ను తిడ్తే తిట్టావ్‌గానీ వినోద్‌ని కలవడానికి వీల్లేదని అనకే!" బ్రతిమలాడుతూ అంది నీలిమ.

"సరే...అయితే ఒకే షరతు మీద నువ్వు వినోద్‌ని కలుసుకోవడానికి అనుమతిస్తాను" అంది కావ్య.

"ఏంటో చెప్పు...!" కళ్ళు తుడుచుకుంటూ సంబరంగా అంది నీలిమ.

"నువ్వు పరీక్షలు రాయాలి. అందుకోసం కష్టపడి చదవాలి. అలా అయితేనే అతన్ని కలుసుకోవచ్చు నువ్వు. ఎటూ చేసి నీ డిగ్రీ నువ్వు పూర్తి చేయాలి. అవునూ...వినోద్ ఏం చదివాడేంటి?" అడిగింది కావ్య.

"డిగ్రీ ఫైనలియర్లో పాపం ఫెయిలయ్యాడే...! ఈ సంవత్సరం తప్పకుండా పాసవుతాడు. నీకు తెల్సా? తను చాలా జీనియస్! తను మోటార్‌బైక్ ఎంత స్పీడుగా నడుపుతాడో! నైన్టీకి తగ్గడు తెల్సా?" గొప్పగా చెప్పింది నీలిమ.

ఆమె వెర్రిబాగుల తనాన్ని చూసి మనసులో నవ్వుకుంది కావ్య. అయినా తన స్నేహితురాలు మనసు సున్నితమని తెలుసు కనుక ఆమెను నొప్పించక "అలాగేలే కానియ్! అతను కూడా నీతో పాటు డిగ్రీ పాసవుతేనే మీ సిన్మాలు, షికార్లు! లేకుంటే నేన్నీతో మాట్లాడనంతే!" అంటూ అనునయించింది కావ్య.

ఆ తర్వాత నీలిమ టేప్‌రికార్డర్ ఆన్ చేసి ఫుల్ సౌండ్‌లో పెట్టింది. నీలిమ వాళ్ళ అమ్మ వచ్చి టిఫిన్, కాఫీలు తెచ్చిచ్చి వెళ్ళింది. పాపం ఆవిడకి పూజలు పునస్కారాల్తో తీరికే ఉండదు. కూతురు గురించి ఎక్కువగా పట్టించుకోదు. తండ్రికేమో సారా కాంట్రాక్టులతోనే దినం గడుస్తుంది. మానసికంగా ఒంటరిదైపోయింది నీలిమ. ఆమెకి కావ్య స్నేహితురాలిగా దొరకడంతో తన ఎమోషన్స్, ఫీలింగ్స్‌నన్నింటినీ తన ఫ్రెండ్‌తో పంచుకుంటుంది.

నీలిమకి వినోద్ కాలేజీలో ఫ్రెషర్స్‌ని ర్యాగింగ్ చేస్తూ పరిచయమయ్యాడు. వినోద్ క్లాస్‌మేట్స్ నీలిమని రాగింగ్ చేస్తుండగా గమనించాడు

**(18వ పేజీ చూడండి....)**

ఆమెని. భయంతో వున్న ఆమె కళ్ళు లేడిపిల్లని గుర్తు తెచ్చాయి. జాలిపడి తన క్లాస్‌మేట్స్ బారి నుంచి కాపాడాడు నీలిమని.

అప్పటి నుంచే వినోద్ నీలిమ హృదయంలో చోటు సంపాదించేశాడు. నీలిమ దృష్టిలో వినోద్ హృతిక్‌రోషన్ కంటే తక్కువేమీ కాదు. ఇద్దరి మనసులు కలిశాయి అనడం కంటే అభిరుచులు, అలవాట్లు కలిశాయి అనడం సబబుగా వుంటుంది.

వినోద్‌తో తన సిన్మాలు, షికార్ల సంగతి కేవలం కావ్యకి మాత్రమే తెలుసు. తన తల్లికి గానీ తండ్రికి గానీ ఈ విషయాలేమీ తెలియవు. అయినా కావ్యకి కూడా తెలియని మరో విషయం వుంది.

అది నీలిమ, వినోద్‌ల మధ్య రూపుదిద్దుకుంటున్న 'సమ్'బంధం. కానీ వీరిద్దరి ప్రేమ కథలో వినోద్‌కి ఎలాంటి దురుద్దేశాలు లేవు. అతను ఈ సంవత్సరం గనుక డిగ్రీ పాసవకపోతే అతని తండ్రి అతని పెళ్ళి మేనత్తకూతురు పంకజంతో చేస్తానని వార్నింగ్ ఇచ్చాడు. పంకజానికి తొర్రిపళ్ళు, మెల్లకన్ను ఉన్నాయి. వినోద్‌కి అందుకే ఇష్టంలేదు ఆ పెళ్ళి. అలాగని డిగ్రీ పాసవడం కూడా జరగదు. అది అతనికి బాగా తెలుసు. అందుకే నీలిమని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాడు. ఇంక నీలిమ ఈ విషయమై కొంచెం గాభరాగా మరింత సంబరంగా వుంది.

వినోద్ తనని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాడని కావ్యకి చెబితే తిడుతుందని భయపడి నీలిమ చెప్పలేదు.

వాళ్ళిద్దరి స్నేహం అలా కొనసాగుతూనే వుంది. ఒక రోజు నీలిమ కావ్యతో కల్సి ఓ స్నేహితురాలింటికి తీసుకెళ్ళింది. అక్కడ కాస్సేపు

## తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు...!

(5వ పేజీ తరువాయి...)

కబుర్లాడుకున్నాక కావ్య "ఇంక వెళ్దామే! ఇంట్లో మా అమ్మ ఎదురు చూస్తుంది" అంది.

అది విన్న నీలిమ "ప్లీజ్ కావ్యా! ఇవాళ నాతో గడపవే! మీ ఇంట్లో నిన్ను ఏం అనరు" అంది బ్రతిమలాడుతూ.

"ఊహూఁ నేను వెళ్ళాలే! ఇంకా నేను చదువుకోవాలి. పరీక్షలు దగ్గరకొచ్చాయి. నన్ను వెళ్ళనీ..." అంది కావ్య.

"అబ్బా! నువ్వీ పూట ఉంటే మనమంతా కల్సి భద్రకాళి టెంపుల్‌కి వెళ్ళేవాళ్ళం కదా! నువ్వు వుండవే! అక్కడికొస్తే నీకో శుభవార్త చెబుతా!" అంది నీలిమ.

"అదేదో రేపు చెబుదువుగానీ! నన్ను వెళ్ళనీయ్" అంటూ అతి కష్టం మీద అక్కడ్నుంచి బయటపడింది కావ్య.

బయటికొచ్చి చూశాక అర్థమైంది కావ్యకి-అక్కడ వినోద్ బైక్ పార్క్ చేసి వుంది.

"ఈ పిచ్చి పిల్ల ఇందుకా నన్ను ఉండమంది. ఈ వినోద్‌తో ఇంకా ఎన్నాళ్ళు షికార్లుకొడ్తుందో!" అనుకుంది మనసులో.

కావ్య తన ఇంటికి చేరుకుంది. అదే రోజు సాయంత్రం ఏడు గంటలపుడు, ఇంకా చీకటి పడ్లేదు. నీలిమ వాళ్ళ డాబాపై నీలిమ తల్లి చెట్లకి నీళ్ళు పోస్తూ కనిపించింది. అది గమనించిన కావ్య "ఆంటీ! నీలూ ఇంటికొచ్చిందా?" అని కేకేసింది.

"లేదమ్మా! అదింకా మీ ఇంట్లో వుంది అనుకుంటున్నాను. మీ ఇంటికి రాలేదా?" అంది నీలిమ తల్లి.

"లేదాంటీ! మా ఇంటికి రాలేదు. ఉదయం ఫ్రెండ్ వాళ్ళింటికి తీసుకెళ్ళింది నన్ను. అక్కడ్నుంచి కాసేపటికి ఇంటికొచ్చేశాను నేను. తనని కూడా వచ్చేయమన్నాను. కానీ ఫ్రెండ్స్‌తో గడపాలి. తర్వాత వస్తాను అంది. ఇంకాసేపట్లో వస్తుంది లెండి" అంది కావ్య.

"అదేంటి? నీతో పాటు వచ్చేస్తే బావుండేదిగా!" అంది నీలిమ తల్లి. ఈ సంభాషణ వింటూ కావ్య తల్లి బయటికొచ్చింది.

"ఏంటి కావ్యా? ఏమయింది...?"

"ఆఁ ఏం లేదులేవే...నీలిమ ఉందా అని ఆంటీని అడుగుతున్నా!" అంది కావ్య.

* * *

అదే రోజు రాత్రి పన్నెండుగంటలప్పుడు-కావ్యవాళ్ళింటి తలుపులు దబాదబా బాదుతున్నారెవరో. ఉలిక్కిపడి లేచారు కావ్య, ఆమె తల్లిదండ్రులు, సోదరుడు.

కావ్య వాళ్ళ తమ్ముడు వెళ్ళి తలుపు తీశాడు. ఎదురుగా నీలిమ వాళ్ళింట్లో పని చేసే కుర్రాళ్ళు ఇద్దరు నించుని వున్నారు.

"ఏమిటి? ఎందుకొచ్చారు?" ధైర్యం కూడదీసుకుని అడిగింది కావ్య.

"మా అమ్మాయిగారు ఇంకా ఇంటికి రాలేదు. అయ్యగారు మిమ్మల్ని రమ్మన్నారు..." క్లుప్తంగా చెప్పారు వాళ్ళు.

"అయ్యో! నీలిమ ఇంకా ఇంటికి రాలేదా? అయ్యోపాపం! ఆంటీ ఎంత కంగారు పడుతుందో ఏమిటో? అమ్మా! నేను వెళ్ళి ఆంటీని పలకరించి వస్తానే!" అంది కావ్య.

"తమ్ముడ్ని కూడా తీసుకుని వెళ్ళవే!" అంది తల్లి.

"ఏంటమ్మా! ఆ నీలిమ ఎక్కడికెళ్ళింది? పాపం వాళ్ళ నాన్నని నేనూ పలకరిస్తాను పద!" అన్నారు నీలిమ నాన్నగారు.


"మీరు ఇంట్లోనే ఉండండి నాన్నగారూ! తెల్లారాక ఆయనని పలకరిద్దురుగానీ. ఆయనకి మేం చెప్తాంలెండి" అంటూ కావ్య తమ్ముడితో కలిసి నీలిమ వాళ్ళింటికి వెళ్ళింది.

నీలిమ వాళ్ళింట్లో లైట్లు వెలుగుతున్నాయి. నీలూ తల్లి ఏడుస్తున్నట్లుగా ఉంది. యాదగిరి అసహనంగా తిరుగుతున్నాడు వరండాలో. అతని మనుషులు నిశ్శబ్దంగా నిల్చుని వున్నారు.

"అంకుల్! నీలూ ఇంటికి రాలేదా?" నెమ్మదిగా అడిగింది కావ్య.

తల తిప్పి చూశాడు యాదగిరి.

"అవున్రా కావ్యా! మా అమ్మాయి ఇంటికి రాలేదు. ఎక్కడికెళ్ళిందో తెల్సా నీకు?"



మామూలుగానే అడిగాడు యాదగిరి.

"ఉదయం ఇద్దరం కలిసి వాళ్ళ ఫ్రెండు వాళ్ళింటికి తీసుకెళ్ళింది. తర్వాత కాసేపటికి ఇంటికి వెళ్దాం రమ్మన్నాను. ఇంకాసేపు ఉందామంది. నేను చదువుకోవాలని, పరీక్షలు దగ్గరికొచ్చాయని చెప్పాను...ఆఁ...ఇంకా సాయంత్రం భద్రకాళి గుడికి వెళ్దాం నన్నూ రమ్మంది. కానీ నేను ఇంటికి వచ్చేశాను" చెప్పింది కావ్య.

"మా అమ్మాయితో కలిసి వెళ్ళినదానివి దాన్ని కూడా నీతో పాటు తీసుకురాలేకపోయావా? అసలు నువ్వు సరిగ్గా అడిగావో లేదోనమ్మా కావ్యా! నా బిడ్డ పట్టి అమాయకురాలు. అయ్యో! నువ్వేం స్నేహితురాలివమ్మా! దాని మానాన దాన్ని వదిలేసి నువ్వు ఇంటికొచ్చేశావు. ఇపుడు నా బిడ్డని ఎక్కడని వెతికేది?" అంటూ బావురుమంది నీలిమ తల్లి.

"మీరిద్దరూ కల్సి వెళ్ళిన ఆ ఫ్రెండు అమ్మాయా? లేక అబ్బాయా?" అనుమానంగా అడిగాడు యాదగిరి.

"అబ్బే! అమ్మాయే అంకుల్! గాంధీ వీధిలో ఉంది వాళ్ళిల్లు" అంది కావ్య. ఆమెకి నీలిమ తండ్రి మాటలు సూదుల్లా గుచ్చినట్లు అనిపించాయి.

"వాళ్ళింటి అడ్రస్ ఇవ్వగలవా?" అడిగాడు యాదగిరి సీరియస్‌గా. ఫ్రెండు అడ్రస్ చెప్పింది కావ్య.

"నేనూ వచ్చేదా అంకుల్!" అంది కావ్య.

"వద్దులేరా! ఒరేయ్ జీపు తీయండిరా" అంటూ తన మనుషులకి కేకేశాడు యాదగిరి.

"మా తమ్ముణ్ని తీసుకెళ్ళండి..ఒరేయ్ చిన్నా! వెళ్ళరా" అంది కావ్య.

"వద్దన్నానా! మీరింక మీ ఇంటికి వెళ్ళండి. గాలి తిరుగుళ్ళు బాగా అలవాటు అయ్యాయి." చివరి వాక్యాన్ని ఒత్తి పలికాడు యాదగిరి.

అది ఎవర్ని ఉద్దేశించి అన్నాడో తెలుసు కావ్యకి. వడివడిగా ఇంటివైపు అడుగులు వేసింది కావ్య.

* * *

తెల్లారింది. ఉదయం ఏడుగంటలు-

"ఏయ్! బడి పంతులూ..."తన డాబాపై నుంచి కేకేశాడు యాదగిరి కోపంగా. కావ్య తమ్ముడు ఇంటి ముందు నిలుచుని పళ్ళు బ్రష్ చేసుకుంటూ డాబాపైకి చూశాడు.

"ఏయ్ నిన్నే! మీ అయ్యని బయటికి పిలువ్" మళ్ళీ అరిచాడు యాదగిరి.

"ఎందుకండీ అలా కోపంగా వున్నారు! ఉండండి! మా నాన్నని పిలుస్తాను" అంటూ లోనికెళ్ళాడు అతను.

ఈ అరుపులు విని బయటికి వచ్చాడు కావ్య తండ్రి.

"నమస్కారం యాదగిరి గారూ! పిలిచారా? అన్నట్లు...నీలూ ఇంటికి వచ్చిందా?" మర్యాదపూర్వకంగా అడిగాడు కావ్యవాళ్ళ నాన్న.

"నువ్వు నీ కూతుర్ని తీసుకుని మా ఇంటికి రా! నీతో చాలా విషయాలు మాట్లాడాలి" అని చెప్పేసి లోనికెళ్ళిపోయాడు యాదగిరి.

"ఏంటండి ఆయనలా అరుస్తున్నాడు! వాళ్ళమ్మాయి ఇంటికి తిరిగి రాకపోతే మన మీద కేకలెయ్యడం! బొత్తిగా మంచీ మర్యాద మరిచిపోయి మాట్లాడుతున్నాడు" ఉక్రోషంగా అంది కావ్య తల్లి.

"పోన్లేవే! కూతురు రాత్రంతా ఇంటికి రాలేదని బాధతో అన్నాడులే. దాన్ని మనసులో పెట్టుకోకూడదు. నేనూ అమ్మాయి వెళ్ళి పలకరించి వస్తాం" అన్నాడు కావ్య తండ్రి.

కావ్య, ఆమె తండ్రి నీలూ వాళ్ళింటికెళ్ళారు. వాళ్ళింట్లో వాతావరణం ఉద్రిక్తంగా వుంది. యాదగిరి రౌద్రంగా వున్నాడు. అతని మనుషులు కావ్యని, ఆమె తండ్రిని మింగేసేలా చూస్తున్నారు. వాళ్ళిద్దర్నీ అలా నించోబెట్టే మాట్లాడ్డం మొదలెట్టాడు యాదగిరి.

"ఏమయ్యా పంతులూ! మా అమ్మాయి నిన్నట్నుంచి ఇంటికి రాలేదు.మరి మీ అమ్మాయితోనే కల్సి వెళ్ళిందట. మరి మీ అమ్మాయి మా నీలూని ఎక్కడ వదిలేసి వచ్చిందో నువ్వడుగుతావా? నన్ను అడగమంటావా?" వెటకారం ధ్వనించింది యాదగిరి గొంతులో.


"యాదగిరిగారూ! మా అమ్మాయి నిన్న తనతో కలిసి వెళ్ళిన మాట నిజమే.కానీ మా అమ్మాయి మధ్యాహ్నమే ఇంటికి వచ్చేసింది. ఆ విషయం తను నిన్ననే మీతో చెప్పింది కూడానూ" చెప్పాడు కావ్య తండ్రి.


"ఆ విషయం పాతదైపోయింది. ఇపుడు మా అమ్మాయి ఎక్కడా కనిపించలేదు మాకు. పోలీసు కంప్లైంటు ఇస్తే మా మర్యాద ఏం కావాలి? మా అమ్మాయికి ఏమీ తెలీదు. పట్టి అమాయకురాలు. మీ అమ్మాయే దాన్ని ఎక్కడో దాచి ఉంచింది అని మేమంటే పోలీసులు మీ అయ్యాకూతుర్లని బొక్కలోకి తోస్తారు."

## ఇది నిజం

హృదయం విశాలమైతే
బాధకు తావేది?
మనసు మహా సముద్రమయితే
చింతకు నెలవేది?
ఎన్నటికీ నీదే పైచేయనకు
నీ నమ్మిక పునాదులు సడలితే కుమలకు
ప్రయత్నం శూన్యమై ఫలమాశించకు
ఓటమినందినా వెనుదిరిగి పోకు
దుఃఖాల ఎండన సంతోషపు ఛాయలున్నట్టే
అపజయాల బీళ్ళల్లో విజయాల చిగుళ్ళుంటాయి
కర్మ యోగివి నీవైతే
కాదా నీదే విజయం!
తెలుసుకు తీరాలి నీవు
జీవితాన ఈ నిజం!

\- రోహిణీ సత్య





"మీ నీలిమ ఇంటికి తిరిగి రాకపోతే తప్పు మాదెలా అవుతుంది అంకుల్? నేనెందుకు తనని దాచి వుంచుతాను?" అవమానంతో తల బరువెక్కసాగింది కావ్యకి.

"నోర్ముయ్! నువ్వే దాన్ని చెడగొట్టావ్. నువ్వు గాలి తిరుగుళ్ళు తిరిగేది కాక దానికి కూడా అలవాటు చేశావ్. అది ఈ రోజున కనిపించకుండా పోయిందంటే కారణం నువ్వే. చెప్పు! మా నీలూ ఎక్కడ? దాన్నేం చేశావ్?" కోపంగా అరిచాడు యాదగిరి.

ఇంతలో పనివాడు పరుగెత్తుకొచ్చాడు అక్కడికి. "అయ్యా! అమ్మాయిగారు వచ్చేశారు."

"ఏంటీ? నీలూ వచ్చేసిందా...ఒసేయ్ నీ కూతురు వచ్చింది చూడు" అరిచాడు యాదగిరి సంబరంగా.

అంతా అటువైపు చూశారు. నీలిమ వస్తోంది వినోద్‌తో కలిసి. ఇద్దరి మెడల్లో దండలు వున్నాయి. పెళ్ళి బట్టల్లో ఉన్నారిద్దరూ. అది చూసి అంతా నిర్ఘాంతపోయారు.

"నాన్నా! నేనూ వినోద్ పెళ్ళి చేసుకున్నాం! మమ్మల్ని ఆశీర్వదించండి" అంటూ వినోద్‌తో కలిసి కాళ్ళకి నమస్కరించింది నీలిమ.

పెళ్ళి బట్టల్లో వున్న నీలిమ, వినోద్‌లను చూసి యాదగిరి దంపతులకి నోట మాట రాలేదు.

## మంచి ఫ్రెండ్స్

బెంగాలీ సెక్సీభామ బిపాసాబసు తన ప్రియుల గురించి కదిలిస్తే, పాత పాటే పాడుతోంది. మిలింద్‌సోమన్, జాన్ అబ్రహాం, డినోమోరియాలు బిపాసాబసుకు మంచి ఫ్రెండ్స్ మాత్రమే కాదు. ప్రియులు కూడా. కానీ బిపాసా మాత్రం ఇందుకు ఒప్పుకోవడం లేదు. అనవసరంగా మీడియా చేసిన ప్రచారం మాత్రమే తప్ప మా ముగ్గురి మధ్య అలాంటిదేమీ లేదు. నాకెవరితోనూ ఎఫైర్ లేదు. మేమంతా మంచి ఫ్రెండ్స్ మాత్రమే అని బుకాయిస్తోంది. నిజాన్ని నిర్భయం ఒప్పుకోవడం కష్టమే కదా మరి.

అది చూసిన కావ్యకి ఉక్రోషంతో కోపం పొంగుకొచ్చింది.

"మీ అమ్మాయి తిరిగొచ్చిందిగా! ఆమెనే అడుక్కోండి ఎక్కడికెళ్ళిందో?" అనేసి "పదండి నాన్నా! ఇంక ఒక్క క్షణం కూడా ఉండలేను నేను" అంది కావ్య వెనక్కి మళ్ళుతూ.

"ఆగు! చేయవలసినదంతా తెర వెనుక నుంచి చేయించి ఇపుడు నువ్వు చల్లగా జారుకుంటే ఊరుకుంటామా? నా కూతురుకి ఎవరో అడ్రస్ తెలీని వాడ్నిచ్చి పెళ్ళి జరిపిస్తే చేతులు ముడుచుక్కూర్చుంటామా?" అంటూ రంకెలేస్తూ "ఏమయ్యోవ్ పంతులూ! నీ కూతురికి కూడా రోడ్డు మీద ముష్టెత్తుకునే బిచ్చగాడికిచ్చి నడి వీధిలో పెళ్ళి జరిపిస్తా! ఎవరు అడ్డం వస్తాడో చూస్తా! నా కూతురు జీవితం నాశనం చేస్తారా మీ అయ్యాకూతుళ్ళు!" అన్నాడు.

"చూడండి యాదగిరిగారూ! మీరిలా మాట్లాడ్డం భావ్యం కాదు. మీ అమ్మాయి తెలిసో తెలీకో ఒక నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయాన్ని ఆమోదించాలో, తిరస్కరించాలో మీరు తేల్చుకోండి. అంతేగానీ జరిగిన దానికి మమ్మల్ని తప్పు పట్టడం భావ్యం కాదు". నిజాయితీ ధ్వనించింది కావ్య తండ్రి గొంతులో.

## వింత కోరిక

'రంగీలా' సెక్సీగర్ల్ ఊర్మిళకు కోరికలు చాలా ఉన్నాయట. కానీ వాటిని తీర్చుకోవడానికి టైమే లేదు అంటోంది. వాటిల్లో ఒక వింత కోరిక కూడా ఉంది. అదేమిటంటే వంట నేర్చుకోవా లనుకోవడమే. వంట నేర్చుకోవాలన్న కోరిక మామూలు అమ్మాయిలకు ఉండటం సహజమే కానీ, ఊర్మిళ లాంటి సెక్సీ హీరోయిన్లకు కూడా ఇలాంటి వింత కోరికలు ఉంటాయంటే ఆశ్చర్యం కలగటం సహజమే కదా!

"అసలు మా అమ్మాయికి ఏం తెల్సని? దాన్ని తప్పుదోవ పట్టించింది మీ అమ్మాయే. అసలు మిమ్మల్ని కోర్టుకీడుస్తా...నా కుటుంబ గౌరవాన్ని నడి బజారు పాలు చేసినందుకు మీ పరువు పోయేలా చూస్తా" కోపంగా అరిచాడు యాదగిరి.

అప్పటిదాకా ఇదంతా వింటున్న నీలిమకి అర్థం అయింది విషయం ఏంటో?

"నాన్నా! ఏమిటిదంతా? కావ్యని ఎందుకు అన్నన్ని మాటలంటున్నారు? ఇందులో దాని తప్పేం లేదు. వినోద్‌ని నా ఇష్టప్రకారమే పెళ్ళి చేసుకున్నాను. అతన్ని నేను గాఢంగా ప్రేమించాను. అతనికి నేనంటే చాలా ఇష్టం! మీకు చెప్తే ఒప్పుకోరని తెల్సే గుళ్ళో పెళ్లి చేసుకున్నాం" అంది నీలిమ.

"అది కాదు బేటా! మీ ఫ్రెండు కావ్య మాకీ విషయం చెప్పలేదు" నసిగాడు యాదగిరి.

"దానికసలు తెలిస్తేగా...అది పిచ్చిది. నాకన్నా అమాయకురాలు. దాని ప్రమేయం లేకుండానే నా పెళ్ళికి మీరు అనుకున్నట్లు అది వచ్చివుంటే దాన్ని నిజంగానే మీరు అన్నంత పనీ చేసేవారేమో" అంటూ కావ్య వైపు తిరిగింది నీలిమ.అప్పటికే అవమానభారంతో తలలు బరువెక్కిన ఆ మధ్య తరగతి తండ్రీకూతుళ్ళు గేటు దాటి వెళ్తున్నారు. ❋

